క్లుప్తంగా

24న ఆత్మగౌరవ సభ

సిరిసిల్లటౌన్: ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ మాలల ఆత్మగౌరవ సభను సిరిసిల్లలో ఈనెల 24న నిర్వహిస్తున్నట్లు సభ జిల్లా చైర్మన్ రాగుల రాములు తెలిపారు. బుధవారం పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి హాజరుకానున్నారన్నారు. మాలలు, ఉపకులాల ప్రజలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఇక్కడ మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దోసెల చంద్రం, జిల్లా కన్వీనర్ వంకల భూమయ్య, సిరిగిరి రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌వోసీ మంజూరు

కోనరావుపేట: మండలంలోని నిమ్మపల్లి గ్రామానికి చెందిన తోట హరీశ్ అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఇంతకుముందు రూ.2.5 లక్షల ఎల్‌వోసీ అందించగా మరోసారి రూ.2.5 లక్షలు మంజూరు చేయించారు.

రైతులు మద్దతు ధర పొందాలి



మంగళ్లపల్లిలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న వైస్ చైర్మన్ మహేశ్

కోనరావుపేట: గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సింగిల్‌విండో వైస్ చైర్మన్ కాశవేణి మహేశ్ అన్నారు. మండలంలోని మంగళ్లపల్లిలో సింగిల్‌విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ప్రారంభించారు. రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. తక్కువ ధరకు దళారులకు విక్రయించి మోసపోవద్దని సూచించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాదవేని దేవయ్య, మల్లేశం, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

క్షయ నిర్మూలనపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది


వేములవాడరూరల్: వేములవాడ రూరల్ మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం క్షయ వ్యాధి నిర్మూలన, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. జిల్లా టీబీ వ్యాధి శిక్షకుడు దండుబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామాల్లో క్షయ వ్యాధిపై అవగాహనతోపాటు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ దివ్యశ్రీ, సూపర్‌వైజర్ గంగమరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

మండెపల్లి మహిళా సంఘం భవనం పరిశీలన

సాక్షి స్పందన

తంగళ్లపల్లి: మండలంలోని మండెపల్లిలో మహిళా సంఘం భవనం నిర్మాణం నిలిచిపోయి 12 ఏళ్లు అవుతోందని తెలుపుతూ బుధవారం ‘సాక్షి’లో కథనం ప్రచురితమైంది. దీనికి స్పందించిన ఐకేపీ సెర్ప్ అధికారులు మహిళా సంఘం భవనాన్ని పరిశీలించారు. సీసీ రాజనర్సయ్య పరిశీలించి కాంట్రాక్టర్ సాగర్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. 13 ఏళ్లక్రితం ఎమ్మెల్యే నిధులు రూ.1.50 లక్షలతో నిర్మాణం ప్రారంభించామని, రూ.1.20 లక్షలు వరకు బిల్లు రాగా మిగితావి రాకపోవడంతో నిర్మాణం నిలిచిపోయిందని తెలిపినట్లు ఏపీఎం బత్తిని పర్శరాములు తెలిపారు.

మహిళలకు స్వయం ఉపాధిపై శిక్షణ



మాట్లాడుతున్న ప్రతిమ ఫౌండేషన్ మేనేజర్ గీతారెడ్డి

ఎల్లారెడ్డిపేట: ప్రతిమ ఫౌండేషన్, జీఎంఆర్ వరలక్ష్మీ సంయుక్తంగా నిరుద్యోగ మహిళలు, యువతకు స్వయం ఉపాధిపై శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ప్రతిమ ఫౌండేషన్ మేనేజర్ గీతారెడ్డి అన్నారు. మండలకేంద్రంలో నిరుద్యోగ యువతతో బుధవారం సమావేశం నిర్వహించారు. టైప్ రైటింగ్, టైలరింగ్, బ్యూటీషియన్ కోర్సులపై ఉచిత శిక్షణనిచ్చేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. ఈనెల 18న నిరుద్యోగ యువకులకు ఎలక్ట్రీషియన్, సీసీ కెమెరాల రిపేర్, బిగింపుపై శిక్షణ ఇస్తామని, మహిళలకు టైలరింగ్‌పై శిక్షణ ఇచ్చే తరగతులు ప్రారంభిస్తామన్నారు. యువకులకు హాస్టల్ వసతి ఉందన్నారు. మరిన్ని వివరాలకు 703882 822లో సంప్రదించాలన్నారు. మజీద్, ఆర్గనైజర్ వెంకటలక్ష్మి తదితరులున్నారు.

మూలమలుపులు.. మృత్యుదారులు



ఆశిరెడ్డిపల్లెలో ప్రమాదకరంగా మూలమలుపు



లింగంపేట శివారులో బోల్తాపడిన ట్రాక్టర్ (ఫైల్)

- మండలంలో ప్రమాదకరంగా మూలమలుపులు
- ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకోని అధికారులు
- సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని వాహనదారుల విజ్ఞప్తి

చందుర్తి : మూలమలుపులు మృత్యుదారులుగా మారుతున్నాయి. మండలంలో సూచికబోర్డులు లేక ఏదో ఓ చోట ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. మండలపరిధిలోని పలురోడ్లపై మూలమలుపుల వద్ద ఎలాంటి హెచ్చరికల బోర్డులు లేకపోవడంతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించకపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. రాత్రి సమయాల్లో అతివేగంతో వాహనాలు మలుపులు కనిపించగా రోడ్డు కిందకు దిగుతున్నాయి. అయినా సంబంధిత అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు.

ప్రమాదాలకు నిలయాలుగా..

మండలం పరిధిలో ఆర్అండ్‌బీ రోడ్లపై మూలమలుపులు ఎక్కువగా ఉన్నాయి. లింగంపేట, మల్యాల, చందుర్తి, మర్రిగడ్డ, మూడపల్లి , ఆశిరెడ్డిపల్లె, నర్సింగాపూర్, జోగాపూర్, బండపల్లి, ఎన్గల్, రామారావుపల్లె గ్రామాల మధ్య మూలమలుపులు అధికంగా ఉన్నాయి. ఈ గ్రామాల శివారులో తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. రోడ్లపై సూచిక బోర్డులు లేకపోవడంతో ఎక్కడ మూలమలుపులున్నాయో తెలియక వాహనదారులు అవస్థలు పడుతున్నారు. గతంలో పలువురు మృత్యువాతపడిన సంఘటనలున్నాయి. అయినా అధికారుల అధికారులు పట్టించుకోవడం లేదు.

మూలమలుపుల వద్దే చెట్ల పొదలు

ఆర్అండ్‌బీ రోడ్డుకిరువైపులా ముళ్లచెట్లు ఏపుగా పెరిగి రోడ్లపైకి వస్తున్నా వాటిని అధికారులు తొలగించడం లేదు. దీంతో ఎదురుగా వచ్చే వాహనాలు దగ్గరికి వచ్చేంత వరకు కనిపించడం లేదు. సైడ్ బరమ్స్ పోసేందుకు ఏటా నిధులు కేటాయించే ప్రభుత్వాలు గత నాలుగేళ్లుగా అధికారులు, ముళ్ల తొలగింపుపై దృష్టిసారించడం లేదు. దీంతో తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ ఏడాదిలో పదిమందికి పైగా రోడ్డుప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు.

సూచికలు ఏర్పాటు చేయాలి



రోడ్లపై మూలమలుపులు ప్రమాదకరంగా ఉన్నాయి. సూచిక బోర్డులు లేక దగ్గరకు వచ్చేవరకూ మూలమలుపులు కనిపించడం లేదు. వాహనాల వేగం ఎక్కువగా ఉన్నప్పుడు అదుపుతప్పి రోడ్డు కిందపడిపోతున్నాయి. అధికారులు సూచిక బోర్డులు ఏర్పాటుచేయాలి

– తోట లచ్చయ్య, జోగాపూర్

ముళ్లచెట్లను తొలగించాలి



హన్మాజిపేట నుంచి బావుసాయిపేట వరకు 10కిలో మీటర్ల దూరంలో ముళ్లకంపులు ఏపుగా పెరిగాయి. ఎదురుగా వాహనాలు వస్తే రోడ్డు దిగేందుకు ఇబ్బందిగా ఉంది. మూలమలుపుల వద్ద ఉన్న కంపను వెంటనే తొలగించి ప్రయాణికులకు ఇబ్బందుల్లేకుండా చూడాలి.

– కుసుంబ జనార్దన్, ఎన్గల్

నిధుల మంజూరుకు నివేదించాం

రోడ్డుపై గుంతలు, మూలమలుపుల వద్ద సూచిక బోర్డులను ఏర్పాటు కోసం నిధులు మంజూరుకు నివేదికను పంపించాం. రోడ్డు పక్కనే ఉన్న ముళ్ల పొదలను తొలగించినా తుమ్మలు వెంటనే పెరుగుతున్నాయి. నిధులు మంజూరు కాగానే పనులు చేపడుతాం.

– శాంతయ్య, ఆర్అండ్‌బీ డీఈ, సిరిసిల్ల

కులవృత్తిని కాపాడాలి



కొండ దేవయ్యకు వినతిపత్రం అందిస్తున్న నాయీ బ్రాహ్మణులు

వేములవాడఅర్బన్: కులవృత్తిని కాపాడాలని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్యకు నాయీ బ్రాహ్మణులు బుధవారం వినతిపత్రం అందజేశారు. వేములవాడలో కార్పొరేట్ స్థాయిలో బార్బర్ షాప్ ఏర్పాటుపై కొండ దేవయ్యకు వివరించారు. దీనికి ఆయన స్పందిస్తూ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి న్యాయం చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఇక్కడ నాయీ బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు గడ్డం నవీన్, ఉపాధ్యక్షులు సంతోష్, రమేశ్, శ్రీకాంత్, అనిల్, లక్ష్మణ్, తిరుపతి ఉన్నారు.

కొనుగోళ్లను వేగవంతం చేయాలి



బోయినపల్లి: ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని, రైతులకు ఇబ్బందుల్లేకుండా కొనుగోళ్లు చేపట్టాలని బోయినపల్లి ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేశ్‌యాదవ్ పేర్కొన్నారు. మండలంలోని దుండ్రపల్లి, అనంతపల్లి, కోరెం కొనుగోలు కేంద్రాలను బుధవారం పరిశీలించారు. రైతులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రమణారెడ్డి, వైస్ చైర్మన్ వినోద్ రెడ్డి, డైరెక్టర్లు నాయకులున్నారు.

భక్తిశ్రద్ధలతో తులసీ కల్యాణం



ఎల్లారెడ్డిపేట: మండలంలోని నారాయణపూర్‌లోని శ్రీసీతారామ చంద్ర స్వామి ఆలయంలో బుధవారం రాత్రి తులసీ కల్యాణం వైభవంగా నిర్వహించారు. అర్చకులు వేణుగోపాలాచారి, మాజీ సర్పంచ్ నిమ్మ లక్ష్మీనారాయణరెడ్డి, దొమ్మాటి నర్సయ్య, సూర నర్సయ్య, లద్దునూరి హన్మాండ్లు, బొమ్మడి రాజలింగం తదితరులు పాల్గొన్నారు.

పట్టా చేయిస్తానని మోసం.. వ్యక్తిపై కేసు

కోనరావుపేట: కొండాపూర్‌కు చెందిన పెద్దపల్లి స్వామి అనే రైతు పొలం పక్కన ఉన్న ప్రభుత్వ స్థలాన్ని పట్టా చేపిస్తానని ఎండీ. గౌస్ పాషా అనే వ్యక్తి నమ్మబలికి రూ. 40వేలు తీసుకొని పట్టా చేయకుండా తప్పించుకొని తిరుగుతున్నాడు. స్వామి భూమిని పట్టా చేయాలని, లేదంటే తన డబ్బులు తనకు ఇవ్వాలని గౌస్‌పాషాను నిలదీయగా బెదిరింపులకు పాల్పడ్డాడు. బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయగా గౌస్‌పాషాను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై ప్రశాంత్‌రెడ్డి తెలిపారు.

ఆర్టీసీ డ్రైవర్‌పై ఫిర్యాదు

కోనరావుపేట: మరిమడ్లలో ఆర్టీసీ బస్సు నుంచి పడి మహిళకు గాయాలుకాగా బాధితులు ఆర్టీసీ డ్రైవర్‌పై ఫిర్యాదు చేశారు. గ్రామానికి చెందిన రాజారపు వజ్రవ్వ సిరిసిల్ల నుంచి మరిమడ్లకు వచ్చి బస్సు దిగుతుండగా కిందపడి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ఆమెను కరీంనగర్ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. బాధితురాలి కుమారుడు రాజారపు రమేశ్ పోలీస్‌స్టేషన్‌లో ఆర్టీసీ డ్రైవర్ రామచంద్రంపై ఫిర్యాదు చేశాడు. డ్రైవర్‌పై కేసున మోదు చేసినట్లు ఎస్సై ప్రశాంత్‌రెడ్డి తెలిపారు.

నివాళి

వేములవాడఅర్బన్: పట్టణంలోని న్యూ అర్బన్ కాలనీ ప్రాథమిక పాఠశాలలో బుధవారం ప్రజాకవి కాళోజీ వర్ధంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయుడు దుర్శేటి లక్ష్మీనారాయణ, విజయ, విద్యార్థులు తదితరులున్నారు.

గంభీరావుపేట: ప్రభుత్వ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో బుధవారం ప్రజాకవి కాళోజీ వర్ధంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వైస్ ప్రిన్సిపాల్ ప్రభాకర్, ఐక్యూఏసీ కో ఆర్డినేటర్ ఆంజనేయులు, టాస్క్ కన్వీనర్ శ్రవణ్‌కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ధర్మపురి, తెలుగు విభాగం అధ్యాపకురాలు దీపిక, భార్గవి ఉన్నారు.

నిరుపేదలకు వరం సీఎంఆర్ఎఫ్



తంగళ్లపల్లి: సీఎం సహాయనిధి నిరుపేదలకు వరమని కాంగ్రెస్ పార్టీ మండల అధక్షుడు ప్రవీణ్ జేటోని అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయం, భరత్‌నగర్‌లో పలువురికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్, కాంగ్రెస్ నాయకులు ఆసాని సత్యనారాయణ రెడ్డి, లింగాల భూపతి, పెద్దూరి తిరుపతి, లక్ష్మీరాజం, శ్రీనివాస్, ప్రశాంత్, గుగ్గిళ్ల భరత్ గౌడ్, సంధ్య, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

● **గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయాలి**

సిరిసిల్లటౌన్: జిల్లా కేంద్రంలోని చుట్టుపక్కల ఉన్న విలీన గ్రామాలను గ్రామ పంచాయతీలుగా మారుస్తామన్న హామీని కాంగ్రెస్ నెరవేర్చాలని బీజేపీ పట్టణ అధ్యక్షుడు వంగ అనిల్ కోరారు. బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల సమయంలో గ్రామాలను తిరిగి పంచాయతీలుగా మార్చుతామని ఎమ్మెల్యే కేటీఆర్ హామీ ఇచ్చారన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి కే.కే.మహేందర్‌రెడ్డి కూడా బాండ్ పేపర్ రాసిచ్చి ఇప్పటివరకు ఎందుకు హామీ అమలుచేయడం లేదని ప్రశ్నించారు. ఇరు పార్టీల నేతలు చొరవచూపి జీపీలుగా మార్చేందుకు చర్యలు చేపట్టాలని, లేకపోతే ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. సుంకోజీ రమేశ్ చారి, ప్రతాప్, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

● **మ్యాచింగ్ సెంటర్ ప్రారంభం**

సిరిసిల్లటౌన్: సిరిసిల్ల మార్కెట్ ఏరియాలో బుధవారం రేమండ్ మ్యాచింగ్ సెంటర్‌ను నాఫ్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు ప్రారంభించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, రాష్ట్ర నాయకుడు చీటి నర్సింగరావు, జిందం చక్రపాణి, ప్రవీణ్, కౌన్సిలర్లు, షాపు యజమాని వీణ తదితరులు పాల్గొన్నారు.

● **విశ్వబ్రాహ్మణులుగానే పరిగణించాలి**

వేములవాడఅర్బన్: ప్రభుత్వం చేపడుతున్న సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేలో విశ్వబ్రాహ్మణులను ఐదు కులాలుగా విభజించి చేస్తున్న సర్వేను సవరించాలని విశ్వబ్రాహ్మణ సంఘం మాజీ జిల్లా అధ్యక్షుడు పొలాస నరేందర్ బుధవారం ప్రకటనలో తెలిపారు. విశ్వబ్రాహ్మణ విశ్వకర్మల కులానికి చెందిన తాము పూర్వం నుంచే ఐదు వృత్తులు చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నామన్నారు.

● **బాధిత కుటుంబానికి న్యాయంచేయాలి**

సిరిసిల్ల ఎడ్యుకేషన్: నిర్మల్ జిల్లా బాసర ట్రిబుల్ ఐటీలోస్వాతిప్రియ అనే విద్యార్థిని ఆత్మహత్య చేసుకోగా బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని ఏబీవీపీ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం ఏబీవీపీ జిల్లా కన్వీనర్ పెళ్లి రాజురావు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. విద్యార్థినికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తే ఏబీవీపీ నాయకులపై యూనివర్సిటీ అధికారులు, ప్రైవేట్ వ్యక్తులు దాడి చేయడం ఏంటని ప్రశ్నించారు. ఇక్కడ టౌన్ సెక్రటరీ శ్రీనివాస్, అంజి, సాయి, తదితరులున్నారు.

● **విద్యార్థులకు అవగాహన**

వేములవాడఅర్బన్: భువనేశ్వరి ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలో విద్యార్థులకు గ్యాస్ వాడకం, భద్రత చర్యలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగహన కల్పించారు. అనంతరం క్విజ్ పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఏజెన్సీ మేనేజర్ గోపాల్, రాజేందర్, శ్రావణ్, ప్రశాంత్, ప్రధానోపాధ్యాయుడు, తదితరులు ఉన్నారు.

● **ఇసుక ట్రాక్టర్ల పట్టివేత**

ఇల్లంతకుంట: మండలంలోని వంతడుపుల గ్రామ శివారు బిక్కవాగు సమీపంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను బుధవారం పట్టుకున్నట్లు ఎస్సై శ్రీకాంత్‌గౌడ్ తెలిపారు. గ్రామానికి చెందిన చింతకింది నర్సయ్య, రమని బాబు, కందికట్కూర్‌కు చెందిన బిగుల్ల అరుణ్ కుమార్ అక్రమంగా ఇసుక తరలిస్తుండగా పట్టుకున్నామని, వీరిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై పేర్కొన్నారు.

తంగళ్లపల్లి: ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు ఎస్సై రామ్మోహన్ తెలిపారు. మండలంలోని కస్బె కట్కూర్‌లో ఎలాంటి అనుమతులు లేకుండా బిజిగె సతీశ్ ఇసుకను తరలిస్తుండగా పట్టుకునే క్రమంలో పారిపోయాడని, దీంతో ట్రాక్టర్‌ను పోలీస్‌స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

● **మంగళకైశిక ద్వాదశి వ్రతం**

కోనరావుపేట: సుద్దాలలోని చెన్నకేశవస్వామి ఆలయంలో తిరుమల తిరుపతి దేవస్థాన, హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో మంగళకైశిక వ్రతం నిర్వహించారు. ఈ సందర్భంగా గోవింద నామ స్తోత్రములు పారాయణం చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానాల నుంచి పంపించిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు మంగళగిరి కిష్టయ్య, చక్రపాణి, వేణు భక్తులు పాల్గొన్నారు.

● **యువకుడి అదృశ్యంపై ఫిర్యాదు**

ఇల్లంతకుంట : మండలంలోని పత్తికుంట పల్లెకు చెందిన ఏగుర్ల సంపత్ అనే యువకుడు గతనెల 26న ఇంట్లోంచి వెళ్లి తిరిగి రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డ్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సంపత్ హైదరాబాద్‌లో మెడికల్ రిప్రజెంటేటివ్ గా పనిచేస్తూ కూకట్‌పల్లిలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఉంటున్నాడు. సమాచారం తెలిసినవారు 709313 9526 నంబర్‌కు ఫోన్‌చేయాలని కుటుంబసభ్యులు కోరారు.



ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో సౌకర్యాలు లేక విద్యార్థులు, ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. కనీసం కూర్చునేందుకు బెంచీలు కూడా లేవు. దీంతో ప్రయాణికులు చెట్ల కిందే బస్సుల కోసం ఎదురుచూస్తున్నారు. మరుగుదొడ్లలో నీటి వసతి లేదు. తాగునీరు కూడా లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి :
ప్రకాశ్‌రావు, ఆర్టీసీ డీఎం, సిరిసిల్ల 9959225929

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి ‘సాక్షి’ కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626

సర్వేను సక్రమంగా చేయాలి



కోనరావుపేట: సుద్దాలలో సర్వేను పరిశీలిస్తున్న ఆర్డీవో రాజేశ్వర్



వేములవాడ రూరల్ : సర్వే పరిశీలిస్తున్న తహసీల్దార్ సుజాత

కోనరావుపేట: గ్రామాల్లో కొనసాగుతున్న సమగ్ర కుటుంబసర్వే సక్రమంగా నిర్వహించాలని ఆర్డీవో రాజేశ్వర్ అన్నారు. మండలంలోని మామిడిపల్లిలో జరుగుతున్న సర్వేను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో చేపడుతున్న సర్వేను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. కార్యదర్శి ముదాం సతీశ్, ఎన్యూమరేటర్లు ఉన్నారు.

సర్వేను పారదర్శకంగా నిర్వహించాలి

వేములవాడరూరల్: గ్రామాల్లో జరుగుతున్న సమగ్ర కుటుంబ సర్వేలో అన్ని వివరాలు పొందుపరుస్తూ పారదర్శకంగా నిర్వహించాలని వేములవాడ రూరల్ తహసీల్దార్ సుజాత అన్నారు. బుధవారం మండలంలోని మర్రిపల్లి గ్రామంలో జరుగుతున్న సర్వేను ఆమె పరిశీలించారు. ఆమె వెంట ఎంపీడీవో శ్రీనివాస్, సిబ్బంది ఉన్నారు.

ముస్తాబాద్: మండలంలో ఇంటింటా కుటుంబ సర్వే బుధవారం కొనసాగినట్లు తహసీల్దార్ సురేశ్, ఎంపీడీవో బీరయ్య తెలిపారు. ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్ల సమన్వయంతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా సర్వే నిర్వహిస్తున్నారన్నారు. సర్వే ఫారాలను ఆన్‌లైన్‌లో వెంట వెంట నమోదు చేసేందుకు ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి



ముస్తాబాద్: సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను నియంత్రించవచ్చని ఎస్సై గణేశ్ అన్నారు. మండలంలోని పోతుగల్ ఎల్లమ్మ ఆలయంలో గౌడసంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గ్రామాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటుకు ముందుకురావాలన్నారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

సెలూన్ షాపు ప్రారంభం



వేములవాడఅర్బన్: వేములవాడ మున్సిపల్ పరిధి నాంపల్లిలో హైలుక్ ప్రొఫెషనల్ సెలూన్‌ను బుధవారం వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. సెలూన్ యజమాని రాగిరి నాగరాజు, నాయకులు చిలివేరి శ్రీనివాస్, సల్మాన్‌రెడ్డి, కాశ శ్రీనివాస్, నీలం శేఖర్, బొజ్జ భారతి, చిలివేరి సత్తయ్య, శ్రీనివాస్, నీలం గురువయ్య, జడల శ్రీనివాస్ ఉన్నారు.

గుండెపోటుతో యువకుడి మృతి



ప్రవీణ్ (ఫైల్)

వేములవాడఅర్బన్: వేములవాడ మండలం మారుపాకకు చెందిన పడిగెల ప్రవీణ్ (38) గుండెపోటుతో మృతిచెందాడు. మధ్యాహ్నం వరకు స్నేహితులతో సరదాగా గడిపిన ప్రవీణ్ చాతిలో నొప్పి రావడంతో సిరిసిల్ల ప్రైవేట్ ఆస్పత్రికి, అక్కడినుంచి కరీంనగర్‌కు తీసుకెళ్తుండగా మార్గమధ్యంలోనే మృతిచెందినట్లు బంధువులు తెలిపారు. మృతుడికి భార్య, కుమారుడు, కూతురు ఉన్నారు.

● **మత్తు పదార్థాలకు బానిస కావొద్దు**

ముస్తాబాద్: యువత గంజాయి, మత్తుపదార్థాలకు బానిస కావొద్దని తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు పేర్కొన్నారు. బుధవారం మండలకేంద్రంలో సాంస్కృతిక సారథి నాయకుడు ఎడ్మల శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆటపాటల ద్వార అవగాహన కల్పించారు.

వైద్య సిబ్బందితో సమీక్ష

వేములవాడరూరల్: వేములవాడ రూరల్ మండలంలోని హన్మాజిపేట ప్రాథమిక కేంద్రంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వసంతరావు ప్రోగ్రాం ఆఫీసర్లు, వైద్య సిబ్బందితో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని కేంద్ర ఆరోగ్య పథకాలపై ఉప ఆరోగ్య కేంద్రంలోని ఆశాకార్యకర్తలు, ఏఎన్ఎంలు గర్భిణులను గుర్తించి ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రసవాలు జరిగేలా చూడాలన్నారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో రజిత, అంజలి తదితరులు ఉన్నారు.

అక్రమ రిజిస్ట్రేషన్ రద్దు చేయాలని వినతి



గంభీరావుపేట: తమ అత్తపేరుపై ఉన్న వ్యవసాయ భూములను తన ప్రమేయం లేకుండా ఆడబిడ్డలు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని, వెంటనే రిజిస్ట్రేషన్‌ను రద్దుచేయాలని ముచ్చర్ల గ్రామానికి చెందిన మెతుకు (కర్రె) నర్సవ్వ బుధవారం తహసీల్దార్ భూపతికి విజ్ఞప్తి చేసింది. ఆమెకు మద్దతుగా గ్రామానికి చెందిన వందమంది గ్రామస్తులు తహసీల్ కార్యాలయానికి తరలివచ్చారు. బాధితురాలికి న్యాయం చేయాలని తహసీల్దార్‌ను కోరారు. ఇంటిని, ఇంటి స్థలాన్ని కూడా తనకు ఇప్పించాలని బాధితురాలు కోరింది.

కమిటీ ఎన్నిక



గంభీరావుపేట: రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మండలశాఖ నూతన కార్యవర్గాన్ని రాష్ట్ర కార్యదర్శి గోల్కొండ శ్రీధర్, జిల్లా కార్యదర్శి మహేందర్‌రావు ఆధ్వర్యంలో జరిగింది. అధ్యక్షుడిగా ఫసియొద్దీన్, ప్రధాన కార్యదర్శిగా అంబేడ్కర్, ఉపాధ్యక్షులుగా శ్రీశైలం, మహిళా ఉపాధ్యక్షులుగా రాజ్యలక్ష్మి, కోశాధికారిగా నరేశ్ ఎన్నికయ్యారు.